PS01J673

PROSE POEMS OF VANAMALI

వనమాలి

వచన పద్యాలు

ps01J673

వనమాలి వచన పద్యాలు

PROSE POEMS OF VANAMAALI

With English Translation
by the Poet.

A Blue Voice Publication
HYDERABAD.

894.827 1(8)

ಪಸ — ಪ

2898

First Edition
October 1976.

Copies 1000

Copy right of Text & Translation
reserved by poet.

Available at :

1. A. P. Book Distributors,
   3237 Rashtrapathi Road,
   Secunderabad (A. P.)

2. C. L. S. Book Shop,
   Nampally Station Road,
   Hyderabad.

Printed at :
SRI VARALAKSHMI PRESS. HYDERABAD,

NOTE TO THE PUBLISHER.

Please do not hasten to correct words or ideas in the poems. It appears you said that words should enter the temple of poetry only in pious attire. Dwelling on the same point Camus said, "obscenity in literature can attain certain grandeur." However, I do not say your contention is totally erroneous nor do I consider that Camus is entirely perfect. Depending on the context and intensity of feeling the poet has to pick his own words. In fact this occurs even without the knowledge of the Poet.
The poet should not be confined to any one school of thought or theory. He should breathe in his creative world with great freedom. As a matter of fact that is my Poetic character. If you change the words or thoughts in my poems, you should therefore realize, you are imposing the tyranny of your theories on me.

So I trust you will not make any corrections in the poems on your own. Otherwise printing these poems will be totally useless for me.

Yours
Vanamaali

పబ్లిషర్ కు ఒక మాట-

కవితల్లో పదాలని కానీ భావాలని కానీ మార్చొద్దు. "మడి కట్టుకుని పదాలు కవిత్వం అనే దేవాలయంలోకి రావాలి" అన్నావట. దాన్నే చెపుతూ, Camus "obscenity in literature can attain certain grandeur". అన్నాడు. అంత మాత్రంచేత నీ సిద్ధాంతం శుద్ధ అబద్ధం అనను. Camus చాలా perfect అనికూడా అనను. సందర్భాన్ని బట్టి భావంలో తీవ్రతని బట్టి కవి తన పదజాలాన్ని మార్చుకోవాలి. అసలు ఆ మార్పు కవికి తెలీకుండానే జరిగిపోతుంది.

కవి యే వొక్క school of thought కి కానీ సిద్ధాంతానికి కానీ confine అవకూడదు. ఎంతో స్వాతంత్ర్యంతో రాయాలి. నేను అలా రాశాను. నువ్వు ఆ పదాలని మారిస్తే నీ సిద్ధాంతాలని నా మీద impose చేసినట్లవుతుంది.
కనక పదాని యెట్టి పరిస్థితుల్లోనూ మార్చొద్దు. లేకపోతే ప్రింటింగ్ దండగ.

ఇంతే

వనమాలి

CONTENTS

		Page
Note to the publisher	.....	3
నా గ్రామం My Village	.....	7
ఆరిటాకులో భోజ్యాలు Food on Plantain leaves	.....	11
జీవించడమే ఒక వ్యసనం Life, addiction	.....	13
చూపుల పంతెన Bridge of eyes	.....	15
ఆ కళ్ళని విను Listen to eyes	.....	17
ప్రవాహాల కోసం-తీరాల కోసం For rivers for shores	.....	19
బైరాగులతో With wandering Monks	.....	21
ఆత్మహత్య Suicide	.....	23
అంతంలో అనంతం Eternity in End	.....	25
తుది ఘట్టం Last Scene	.....	27
మళ్ళీ దుస్తులు జారిపోతాయి Again clothes drop	.....	29
ధన దాహం Thirst for money	.....	33
శ్రమ పరిణామం Evolution of Labour	.....	35
చివరికి In the End	.....	39
ఆరవనంబరు గది Room No. 6	.....	43
జారిపోయిన రంగులు Colours that withdrew	.....	47

PROSE POEMS OF VANAMAALI

వనమాలి వచన పద్యాలు

నా గ్రామం

దూరం నించే చూచే ఆ నియంతలకి
నా గ్రామం
దర్జివాడి కాళ్ళ దగ్గరి అందమైన
గుడ్డపేలికలా కనబడుతుందేమో
నిండా గుళ్ళ గోపురాలు కొబ్బరి చెట్లు
ఆకలి డొక్కల పసిపిల్లలు
ఒకదాంట్లో ఒకటి కలిసిపోతూ ఎవరికీ
తెలీనట్లుగా వుండిపోతాయి
నాకు నిద్రలో లేచే దురభ్యాసం వుంది
నా మెళుకువ చీకటిని మాత్రమే చూస్తుంది
చీకటిలో ఆకలినీ చలినీ చిరిగిన బట్టల్నీ చూస్తుంది
యీ గ్రామం కాలవల్లోకి నీళ్ళు ఎంతో
మగతగా వస్తాయి
తూములోపల తూముల మీద
పాములు నివసిస్తాయి
కాని నీళ్ళకోసం కర్రలు బుసకొడతాయి
కాటేస్తాయి
ముళ్ళ కర్రలు ముసలి డొక్కలు పనిచేస్తాయి
ఘాటైన ఎండ నాసికలో స్వారీ చేస్తుంది
నా గ్రామం గురించి
గ్రామీణుల స్వచ్ఛందాన్ని గురించి అమాయకత్వాన్ని గురించి
దేశంలో రహదారులన్నీ కలలు కంటుంటాయి
కాని గ్రామాన్ని ప్రవేశించగానే
ఆ దారుల తలల్ని పశువుల
మల మూత్రాలు
కాధిస్తాయి బెదిరిస్తాయి

MY VILLAGE

To those rustic dictators
who cast their looks from a distance
my village may look like a beautiful piece of cloth
lying at the feet of a tailor
full of temples rising with tapering structures,
clusters of coconut trees swinging in the air, hungry
children fluttering around–
all mixing in one another
remain without being felt by anyone of their existence.
I have the bad habit of waking up in sleep
My wakefulness sees only darkness,
sees in darkness
only hunger, cold and torn rags
Into the canals of this village flow waters
with dreamy footsteps.
Snakes live in and around sluices
But wooden sticks hiss and bite,
sticks with nailed
ends and
wrinkled and drooping stomachs work for food.
Scorching sun rides in the nostrills;
of my village and of the freedom loving innocent villagers
all the roads in the country keep dreaming
But the moment you enter
you are agonized to find the
cattle dunging and urinating
on the heads of those very

అన్నిటిని మించి నా గ్రామం
అందంగా కనబడుతుంది ఆ నియంతకు
తలలూపే కొబ్బరి చెట్లు గుళ్ళు గోపురాలు
ఆకలి పిల్లలు.....

26-5-'76

dreaming roads.
Above all my village looks beautiful
to that despot, all
the coconut trees waving their branches
temples with their
tapering heads and hungry children,

అరిటాకులో భోజ్యాలు

మనిషి కాలాన్ని తిని జీవిస్తున్నాడు
కాలం మనిషిని పీక్కు తిని బతుకుతోంది
మన మిద్దెల మీద మిద్దెల చుట్టూ
పచ్చిక బయళ్ళు
అన్నీ లేత అరిటాకులో భోజ్యాలు
గాలి చెబుతోంది కిటికీలోంచి చూస్తూ
కాలం తన గంభీర వదనంతో మనల్ని వీక్షిస్తోందని
మన మందరమూ అర్థం కాని అక్షరాల్లా
భూమిలోకి జారిపోతున్నామని.
గంట మోగేలోగా అందరమూ
మన గమ్యంలో యిమిడి పోయుంటాము
మన వుక్కు ఛాతీల మీది రోమాల్లా
మహావృక్షాలతో నిండిన అడవులు మాత్రమే మిగిలిపోతాయి.
ఎప్పుడో ఎక్కడినించో వచ్చే మనుషులతో
అస్పష్టమైన భాషల్ని పల్కుతూ.
మనుషులంతా భవిష్యత్తులోకి పోతున్నారు
భవిష్యత్తు అంతా గతంలోకి వడివడిగా నడిచి వస్తోంది
నేను మాత్రం ఈ మనుషులు చిక్కుబడిన
ఖాటల్లో
పోస్టు డబ్బాలా నిలబడి వున్నాను
అర్ధరాత్రికోసం ఎదురు చూస్తూ
సిద్ధార్థుడిలా పడగ్గదిని వదిలి పారిపోయేందుకు.

21-4-'75

FOOD ON PLANTAIN LEAVES

Man eats time and lives,

Time tears and eats man.

on our terraces and arround them pasture lands

all like hot and steaming food served on fresh plantain

leaves, tantalizing—

Wind tells us that time is staring at us with grim

countenance

and that we are all slipping into Earth like

inscrutable words and syllables

By the time the bell rings we fit in to our destiny :

like hairs on our chests only forests with great trees remain.

with human beings issuing from some unknown time from

some unknown space with unintelligible speech on their

tounges

All human beings are walking into the future

all the future is walking briskly into the past ;

like a Post–Box on the roadways where people lie

entangled I stand alone awaiting midnight

to flee away deserting the bed-chamber like Siddhartha

జీవించడమే ఒక వ్యసనం

ఏ బాధల ఈదరగాల్లోంచి కొట్టుకు పోతున్నానో
ఎవరికీ తెలీదు
అలంకార శాస్త్రమంతా వికారంగా వుంది
నావెంట నడువలేక వెనుకపడ్డ భాష ఎంతోదూరాన
మూర్ఛిల్లి చనిపోయింది—
సంధ్యవర్ణాల రోదనలు మరింత తీవ్రంగా మారాయి
చూస్తూ ఉండగానే నక్షత్రాల్లోకి చీకటి అలుముకు పోతుంది
నిద్రపట్టక ప్రతి రాత్రి నిశను కలత చెడతాను
తెల్లవారి ప్రొద్దెక్కుతున్నా నా మగతకలలు
పూర్తిగా చెదరిపోవు
ప్రేమ ఒక వికృత వ్యాధిలామారి నాహృదయాన్ని
కృశింప చేస్తోంది
ఇవన్నీ ఒక్క వేసవి ఋతువుకే తగిన లక్షణాలు
అంటే అది వచ్చిందా.....?
లేక నేనే దాన్ని ముందుగా అందుకున్నానా?
తారీఖులు తారుమారై నాకోసం మారిపోతాయి
అపలే నేనొక దుర్గుణ సంపన్నుణ్ణి
చూడు,
ఇక్కడ ప్రతీది ఒక దుర్వ్యసనం
మమకారం ఒక వ్యసనం నిరీక్షణ ఒక వ్యసనం
ప్రేమ ఒక వ్యసనం నిట్టూర్పు మరో వ్యసనం
అంతెందుకు
నేమ ప్రాస్తున్న ఈ కవిత్వం
జీవితాన్ని మరిచి పోయేందుకుగా నే నలవర్చుకున్న
ఒక వ్యసనం మాత్రమే.....

LIFE ADDICTION

No one knows by which wild winds of sufferings and
sorrows I am blown off
The science of poetics looks loathesome to me
language which could not follow me failed and died
far far behind me
Crisis intensifies in colours and wails of the evening
Before our very eyes darkness seeps into stars
losing my sleep I torture the night every night
Although the sun rises in the morning my dreamy
dreams keep lingering and do not disperse ;
Love turning into a hideous disease famishes
my heart
These are all symptoms becoming only of the summer
Has it arrived . . .? or I myself reached it in advance?
dates tumble down and topple over for me
I am wealthy with a treasure of bad qualities
Look, here everything is an addiction
affection is an addiction, waiting is addiction
Love is addiction sigh addiction
Even my Poetry for that matter is nothing but
an addiction which I cultivated to forget the pangs
of life

చూపు● వంతెన

ఏదో విధంగా చివరికి తప్పించుకున్నాను
ఆ కేకల్నించి
ఓహ్ గట్టిగా అరుస్తున్న మనిషిని
చూస్తుంచే మానవజాతి మీదనే
ద్వేషం పుట్టుకొస్తుంది
మెత్తటి ఎండ చెట్ల మీద పడుతోంది
మేఘాల ఇసుక తిన్నెలు ఆకాశం నిండా
పరచుకున్నాయి
పశువులు ఆ తృష్ణల వెంట నిర్విరామంగా
ప్రవహిస్తున్నాయి
వా కళ్ళు ప్రతి వస్తువుని చూస్తున్నాయి
వుత్త కళ్ళని వస్తువుల మీదికి
ప్రసరించేంతటి నిచ్చణ్ణి కాను
వస్తువులకీ నా హృదయానికీ మధ్య చూపుల
వంతెన నిర్మిస్తాను
ఆకులు లేని బూరుగు దూది చెట్టు
వెనక నీలి ఆకాశం
ఈ దృశ్యం మాత్రమే నన్ను ఉక్కిరి బిక్కిరి
చేస్తోంది
లోపి కొమ్మల్లో చిక్కుకున్న నీలిమలో నిశ్శబ్దం
నన్ను వూపిరి సలుపుకోనీయడం లేదు
ఓహ్ !
విజమైన నిశ్శబ్దాన్ని కళ్ళు మాత్రమే
అనుభవించగలవు
చెవులు అనుభవించడం పశుత్వం అవుతుంది

7-7-'76

BRIDGE OF EYES

Some how I escaped from the maddening noise

of the work-a-day world

Oh, the crude face of the human being wildly shouting !

how much hatred it churns in my bosom against

the entire mankind !

Soft sunshine rubs itself gently to the bodies of

the trees

Clouds spread across the sky like undulating sand-

dunes

birds flow continually along ripples of thirst

My eyes see every object; I am not so mean to

turn blank eyes towards them

I raise bridges with my eyes between objectis

and my heart.

Behind the leafless tree of silk-cotton, the blue sky...

It is this scene over there, that silence of the blue

tattered and imprisoned in the naked branches,

which leaves me breathless.....

oh. only eyes can feel the true silence

the ears experiencing it is pure bestiality

ఆ కళ్ళని విను

వేదవాడి మాసిన అంగీ చిరుగు నోరువిప్పింది
నాల్కలు వినిపిస్తున్నాయి కేకలు కనిపిస్తున్నాయి
గాధల అగాధాలు తేలిపోతున్నాయి
ఎవరి వాంఛల ఫలితాలో
ఆ అమాయక కాయాలు
చలి మంటల చుట్టూ నగ్నమైన గాయాలు
పంక్తి లేదు సహపంక్తి లేదు
జ్వాలల్నే తునకలు తునకలుగా భుజిస్తున్నారు
కలల గంజాయిని నంజుకుంటూ
స్నేహితుడా, అగ్నిని జీర్ణించుకుంటున్న
ఆ కళ్ళని విను !
అందం వొక భ్రమ
ఆ మహోజ్వల ప్రేమ కూడా వొక
శైంగిక ప్రక్రియ మాత్రమే
ఎందుకు మనకీ పాలరాతి కట్టడాలు
పిడికెడు వేలపిండైనా చాలు
యీ రాత్రి గడిచి పోయేందుకు
ఆ నల్లటి కారులో తేలివస్తున్న చంద్రబింబాన్ని
మబూచి వ్యాధిలా మారి కాగలించుకుంటాను
నాగరికత పేరుతో లోకం మనల్ని
మోసం చేస్తోంది
సూర్యుణ్ణిలా మారి నా కిరణాలతో
వేటాడుతాను
రసగుళిక లాటి యీ భూగోళాన్ని.

29-2-'76

LISTEN TO EYES

The dirty torn clothes of the poor opend their
mouths; tongues are heard, shouts are heard; the gulfs of
their stories float
The consequences of whose sexual desires they are,
those innocent fragile bodies!
around the bonfires the naked wounds
nobody beside to dine with–gorging only on flames
making them into bits and pieces and sucking the
marijuana of dreams as side–dish
O friend listen to those eyes which are digesting fire
into their system
Beauty is an illusion, Even the great love is only
a genre of sex
Why these magnificent marble edifices for us,
even a fistful of rice is enough to pass this night
That full moon floating, in the shining whale like
black car, I will enfold in my titanic embrace
turning into veritable small pox
We are cheated in the name of civilization
I shall change myself into the great sun and
hunt that mercurial-bulb the Earth with my cruel
scorching rays.

prose Poems of Vanamaali

ప్రవాహాల కోసం - తీరాల కోసం

పళాకాన్ని యెత్తినట్లు ఆరోజు
తెరచాప నెందుకెత్తానో తెలీదు
ఆ అగాధమైన భావాల్లోకి చుక్కాన్నెలా తిప్పానో తెలీదు
యేవేవోతీరాలు నన్ను ఒరుసుకుంటూ పోయాయి
రంగురంగుల వృక్షాలు నామీదికి కొమ్మల్ని చాపాయి
ప్రవాహాలకోసం చుక్కాన్ని త్యాగం చేశాను
వృక్షాలకోసం తీరాలని త్యజించి వచ్చాను
నిన్నటి దినం కుడా
నా బాహువుల్లాటి శాఖల నుంచి రాలిన
పారిజాత పుష్పాలని
నేనే ఒక పాపాయిలా ఏరుకున్నాను
ఈరోజు నాబాహువులు
వర్షించే దీక్షతో వున్న మేఘాల్లా
ఎటుకేసో ఎగిరి పోతున్నాయి
ఆశయాలన్నిటినీ నాయింటిమీద వాసాలుగా
పరుచుకున్నాను
తెలీదు మరి
రాత్రిఎలా గడుస్తుందో

8-8-75

FOR RIVERS FOR SHORES

I do not know why I raised my sails that day
like a flag unfurled
I do not know why I steered my ship
into the great gulf of thoughts
Some unknown shores rush past me jostling my body
Trees stretch their rainbow-branches over me
I have given up steering for the floods
I abandoned shores for the trees
till yesterday like a boy I picked parijatha flowers dropped
from my own arms which resemble branches of trees
Today my arms are flying off towards unknown
horizons like clouds determined to rain
I fixed all my ideals as rafters to my house
But I do not know how this night will pass.

వైరాగులతో

అప్పుడు తప్ప
ప్రేయసి కేశాల అలలమీద తేలుతున్న
పడవలు కనిపించవు
ప్రేమికు లెప్పుడూ
కాషాయ వస్త్రాలని ధరించాలి
మతాల్లోని అదృశ్యమైన
గంజాయి పొగల్లో డేగల్లా ఎగరాలి
అప్పుడు తప్ప ప్రేయసి ఫాలపుల్లో
ఇంద్ర ధనస్సులు కనబడవు
మెదడులో భావాలు పుడతాయి
అలస్యమైతే దేహంలోకే కరిగిపోతాయి
పొగలమధ్య ఆరిపోతున్న సూర్యుడు
తుఫానుల్ని సృష్టిస్తాడు
నీ మెడకి కలల రుద్రాక్షమాలలు
వేలాడు తుంటాయి
చేతిలో జ్ఞాపకాల తంబురా
మోగుతుంటుంది
నీ తెల్లటి నిమీలిత నేత్రాలని చూచిన
ప్రతివాడు సులువుగా అర్థం చేసుకుంటాడు
నీ లోపలి భాగమంతా
పాలరాతితో తయారయిందని
ఆ నిమిషంలో నీ నడక
ఎంత హుందాగా వుంటుందంటే
దేవత ప్రత్యక్షమై నప్పటికీ
నీలోంచి చూపులు విడుదల కావనిపిస్తుంది
కనకనే
ప్రేమికులెప్పుడూ
కాషాయ వస్త్రాలని ధరించాలి.

WITH WANDERING MONKS

Only then - the boats floating on the waves of the

beloved's hair can be seen

lovers always should don saffron robes

should fly like daring eagles in the thin gauze of

marijuana smoke

in the monastic abondons of remote seclusion—

Tlll then rainbows can not be seen in the arms of the beloved

ideas take birth in the brain

when delayed they melt into the very body

the sun slowly losing light amidst the smoke, creates storms.

Neeklaces of dreams of Rudraakshas swing over your chest

Among the fingers the string of memory keeps humming
like 'Ektar'

Everyone who sees your half open white eyes. realizes that.

your entire inner part is made of marble

In that precious moment the very gait of your being is so

majestic that eventhough the angel descends in front of your

your looks will not be released from your eyes

that is why lovers should always don saffron robes

Prose Poems of Vanamaali

ఆత్మహత్య

కుగ్రామంలాటి నా జీవితంలో
ఎన్ని అనుమానాలు ఎన్ని అపార్థాలు
బొగ్గుపులుసు వాయువులా యెంతటి అశాంతి
అనుభవాలు నాలోంచి గడిచిపోతూ
తమ సత్యాలని నాకు విప్పి చెప్పాయి
అందమైన ప్రతీ దానిది
ఒక విషాదాంతమే అని తెలుసు
ఇష్టం లేకున్నప్పటికీ పునర్జన్మ సిద్ధాంతాల్ని
ఆశ్రయిస్తున్నాను
ఈపిడి బాకుతో నా మనుగడకి
అంతం నిర్ణయించు కుంటున్నాను
నాకళ్ళ డేరాలలో నిశ విశ్రమిస్తుంది
ఉదయాలని వెతుక్కుంటూ వెళ్ళిపోతుంది...
నేను మట్టుకు పోరాడుతూనే వుంటాను
జీవించాలనే ఒక కోరిక కోసం
రాళ్ళగుట్టని ఓడించాలనుకునే ఆ
కెరటంలా
అందుకే
నా వ్యక్తిగత సమస్యల మధ్య నేనొక
తర్ఫీదులేని సైనికుడిలా నిలబడి
కవచం కిరీటం ధరించి సమరానికి సిద్ధమౌతుంటే
ఒక్కోసారి నా కత్తే నన్ను
పేలవంగా చూస్తుది

12-9-87

SUICIDE

In my life which is
like a remote tiny village
how many humiliations, how many misunderstandings
how many bitter experiences
how much unrest
pass through me like carbondioxide and
unfold their truths to me.
I know all that is beautiful
will suffer from a tragic end.
I am forced to take refuge under the theory
of rebirth eventhough I do not like to.
with this dagger I am determining the end of my life.
night rests in the tents of eyes
and goes in search of dawns
But I keep on fighting
for the one desire of living
just like the wave which attacks doggedly and repeatedly
the heap of granite boulders,
all the time aspiring to defeat it.
That is why when I stand
like the untrained soldier that I am,
amidst multitudes of my problems and
get ready for the battle wearing armour and helmet,
my own sword at times
looks at meand heckles.

అంతంలో అనంతం

ఎంతోసేపు జరగలేదు ఆ పాట కచ్చేరి
శ్రోతలందరూ పడవల సమూహంలా
ఏవేవో తీరాలకి తేలిపోయారు
వాయిద్యా లొకటొకటిగా ఆగిపోయాయి
గొంతుకూడా ఆగిపోయింది
ఖాలీసులమించి భారం దొర్లిపోయింది
కానీ పాట నాకు యింకా వినుపిస్తూనే వుంది
దట్టమైన అడవుల్లోంచి ప్రవహిస్తూ
నువ్వు చూపు కలపడం మానేశావు
నేనుకూడా ప్రేమలేఖల్ని ఆపేశాను
కథ ముగిసిందంటున్నారు అందరూ
మనిద్దరి హృదయాల్లోంచి
నిశ్శబ్దంగా విస్తరించిపోతున్న
ఆ పరిమాళాలు ఎవరి వూహలకి మాత్రం అందుతాయి....
వాక్యాల దైర్ఘ్యం క్రమంగా తగ్గిపోతుంది
పదాలుకూడా ఆగిపోతాయి
అయిపోయింది కవిత అనుకుంటారు
కానీ
నక్షత్రాల వలలో చిక్కున్న ఆ
ఆకాశం సంగతేమిటి ?

28-F-1976

ETERNITY IN END

The music programme did not last long

all the listeners floated away like crowds of boats to some distant shores of unknown horizons.

the musical instruments ceased to play one by one

even the voice stopped away

from over the cushioned mattresses all human waights rolled away.

But I could still hear the song, the song flowing from dense forests.

You stopped joining your eyes with mine;

I too stopped writing love-letters to you

all began to say that our story ended.

But that invisible perfume which spreads silently from both our hearts, can anyone's imagination capture? Gradually the length of sentence diminishes and then the words also cease-

then they think poetry is over.

But.....

what about that sky which is caught in the net of stars.

తుది ఘట్టం

చీకటి నగరాన్నంతా
విషాదపు గుహాలా మార్చింది
దేన్నో పరధ్యాన్నంగా వెతుకుతూ
యీ బజారులోకి వచ్చాను
దీపాలు ముళ్ళలా వెలుగుతున్నాయి
వాటిక్రింద ఆళ ఒక తూనికరాయిలా
కూర్చుని బీదరికాన్ని గుచ్చి గుచ్చి చూస్తోంది
వాతలమీద కొరడా దెబ్బల్లా
ఋణం తీరిక లేని బస్సులు విషాదపు బాకాల్లోంచి
పొగలను వూదుతూ పోతున్నాయి
ఇక్కడ చూడు
ఆకలి చుట్టూ పుట్టిన కాళ్ళు, చేతులు, తలలు
భారంగా ఎలా అడుగులేస్తున్నాయో
సన్నటి మెడల్లోంచి వేలాడే చేతులు
నిండని సంచుల్లో కర్తీని మోస్తున్నాయో
'నిరుత్సాహాన్ని వాళ్ళ చేతుల్లో పెట్టి
కొన్నదంతా ఆ గోరి
వంట గదిలో వండుకు తిను' అంటూ
వచ్చిందొక పండుగ
యీ విషాదాంతపు తుది ఘట్టంలో.
ఉఫ్

నా ఆత్మ యీ బజారులో తప్పిపోతే బావుండు.

18-9-'74

LAST SCENE

Darkness turned the whole city into a suffocating den
of melancholy

searching for something I walked into the street absent –
mindedly

lights were glowing like thorns

under them greed was looking pointedly like a weighing
stone.

like lashes of whips on scorched body, restless by hurrying
motar busses were exuding smoke from their sorrowfull
tubes.

look here–how the legs hands and heads that sprout around
hunger are heavily treading with massive steps.

The heads hanging from lean necks are carrying adulte-
ration in unfulfilled bags.

Then came a festival which placed in their hands dishearten-
ment and disenchantment and asked them to cook all
that they bought and eat it too in the tomb called
kitchen.

In the epilogue of this tragedy oh, I wish my soul may lose
its way in the street.

మళ్ళీ దుస్తులు జారిపోతాయి

ఆ కోరిక నాలో లేస్తున్నప్పుడు
నా కళ్ళు పూర్తిగా తెరుచుకుంటాయి
నా కళ్ళు కనుబొమ్మల్ని దాటి వుబ్బిపోతూ కనబడతాయి
మధ్య భయంకరమైన నల్లగుడ్లు కూడా వుంటాయి
నన్ను నేను వ్యక్తపరుచుకునేందుకు
నీచమైన సైగలెన్నెన్నో చేస్తాను
చతుష్పాదిలా వొంగిపోతాను
ఆమె కూడా లొంగిపోతుంది

దేహాల మించి దుస్తులు జారిపోతాయి
వెలుతురు వస్తుంది రాత్రి జ్ఞాపకాలకి
వికారమైన ఆకృతినిస్తుంది
సూర్యుడు చీకటి కొమ్మల ఖైదీలని విడుదల
చేస్తూ కనబడతాడు
నేను మాయమైపోతాను ఆమె ఇక కనబడదు
వీధుల్లోంచి నడిచేప్పుడు నా వీపు కూడా
భయంగా చూస్తూ వుంటుంది
నువ్వు కనబడతావేమో అని.
నరాల గాలులకి మళ్ళీ లొంగకూడదని
భూమ్మీద ప్రమాణం చేస్తాను
వాకు తెలీదు అవి

గంటలో...రోజులో...నెలలో...
కానీ గడిచిపోతాయి

దిగంతం మీదికి మరుపు తెరలు జారిపోతాయి...
జ్ఞాపకాల చొక్కా జేబుల్లో

AGAIN CLOTHES DROP

When that desire soars in me my eyes open fully

they appear bulging beyond the eye–brows

in the centre lie the fierce black pupils too shimmering

To express myself properly I make several signs which are demeaning to me.

like a quadruped I bend lowly

She also bends the same way

clothes slip away from bodies

day - light begins to filter lending a grotesque shape to memories of night

then sun appears granting amnesty to the prisoners of branches of darkness

I disappear and she too will never appear

as I pass through streets even my back acquires eyes and looks around fear–stricken lest you might be seen

I swear on earth that I should never again succumb to the winds of nerves

whether they are hours or days or months I do not know but they pass away

veils of forgetfulness drop over the horizon

my fingers begin to feel for couriers in the pockets of my memories

నా వేళ్ళు వార్తాహరులని వెతకనుపక్రమిస్తాయి
మళ్ళీ నీ ప్రాంగణాన్ని ఒక ఓడలా చేరుకుంటాను
గాలి వాలుని దూషిస్తూ
ఈసారి కూడా ఆ పదాలు చీకటి కొమ్మల్లోకి
తిరిగి వస్తున్నందుకు

నా పాదాలు భూమిని రోతగా చూస్తాయి
మళ్ళీ దుస్తులు జారిపోతాయి

7-4-'76

Then again I reach your precincts like a ship cruising in the direction of wind

I see the birds again returning to the dark branches

My feet look at the ground with hatred

and again the clothes slip away

ధనదాహం

కిటికీ దగ్గిర పడుకుని దాంట్లోంచి
ఒక రోగిష్ఠిలా నా అనంతమైన చూపులని
ప్రసరిస్తాను.
అవి గగనపు నీలి కుడ్యాన్ని తాకి
ఆగిపోతాయి.
కళ్ళు మూసుకుంటాను
చప్పున నువ్వొక ప్రశ్నార్థకంలా నిలబడతావు
అబ్బ!
నువ్వంటే నాకు రోత
నువ్వు నా లేత గోళ్ళలోకి
సూదిలా గుచ్చుకుపోతావు
దూరమైనప్పుడు నిన్నెంత వుదాత్తంగా
ద్వేషిస్తానో
దగ్గిరై నప్పుడు అంత నీచంగా ప్రేమిస్తాను
అయినప్పటికీ
నువ్వు నా చేతుల్లోకి ఒక ఖాకులా వచ్చినప్పుడు
నిన్ను వస్తువుల్లోకి పొడిచి తీసి
వాటిలోంచి చిమ్మే రక్తాన్ని
ఒక్క బొట్టు కూడా పోకుండా నాకేస్తా.

8-9-'74

THIRST FOR MONEY

Lying beside the window like a convalescent I cast

my limitless looks

They touch the blue walls of the sky and stop

I close my eyes

at once you stand before me like a question mark

Ah, I hate you

I feel, you are peirced into my tender finger-nails

like a pin

how nobly I hate you when you are away

So meanly I love you when you are nearby

Yet when you enter into my hands like a dagger

I stab the objects with you and I lick all

The blood spilt out without leaving a single drop

శ్రమపరిణామం

నా గది గర్భంలో
నా పరుపు వదిలే గంజాయి పోగల లోయల్లో
నేను తూలడం మొదలు వెడతాను
రెండు నిమిషాలక్రితం ఎలావున్నదీ మరిచిపోతాను
గొంతులోంచి పంచలోహాలూ నీళ్ళలా
నా దేహంలోకి దిగిపోతూ కనబడతాయి
నాడులు కండలు బొమికలు రక్తం
అంతా వుక్కు అంతా యినుము
లోహాలకి గనిలాంటి నా దేహం మధ్య
గుండెలో మండుతున్న కొలిమి
అక్కడ
పెద్దపెద్ద సుత్తులు భారంగా
అలలు అలలుగా లేచి పడుతున్నాయి
మానవాకారంలో దానవేంద్రియం
సుత్తుల కింద నలిగి సాగి
మురికి కాల్వల్లోకి రాలిపడిపోతూ కనిపిస్తుంది
మనుషులు ఆనందంగా వున్నారు
వుషః కిరణాల తాకిడికి నిద్రలేచిన పక్షుల్లా.
స్త్రీలు ఇనప బాతుల పిల్లల్తో ఆడుకుంటున్నారు
ఒక స్త్రీ తరంగం నాలోకి ప్రవహించింది.

* * *

లోయలోంచి లేచి నిలబడి
నా మహాకాయాన్ని అద్దంముందుకు తీసికెళ్ళాను...
చేతిలోకి మరో అద్దం వచ్చింది
నా బింబాన్ని చూచుకున్నాను
అరమోడ్పు కన్నుల్ని పరీక్షగా చూచుకుని

EVOLUTION OF LABOUR

In the belly of my room
Among the vallies of marijuana smoke
I begin to wallow
I forget how my condition was
a minute ago
I see those five metals passing through my throat
down into my body
my nerves muscles bones – my blood
turns into iron into steel,
inside my body which is like a
mine for every metal–
on the heart is a burning furnace
There, huge waves of hammers
rise and fall
under which poverty of mankind
in the shape of man is made light
and thin to be thrown into drainage canals
There, men are happy
like birds awakened by the touches of
early rays of rising sun
Women and Children playing with iron balls
a female wave passes into me
I having got up from my valley
take my big body to a mirror
another mirror comes into my hand
I observe my own image

Prose poems of Vanamaali

నేనెందుకు కవినైంది తెలుసుకుంటాను
నా వుబ్బిన కళ్ళు చెక్కిళ్ళు
నన్ను నేను ప్రేమించుకుంటాను
ఆ భారాన్ని భరించలేక
నా అందం కింద నేనే నలిగిపోతాను
నా మెదడులో నాడుల మీద
పెద్ద పెద్ద సుత్తులు
అలలు అలలుగా లేచిపడ నుపక్రమిస్తాయి.

-12-'75

looking in to my half-closed eyelids
I understand what made me a Poet
my juicy cheeks and swollen eyes-
I soon find myself in love with me
which becomes unbearable
sooner I'll be crushed
under my own beauty-
In my brain on my nerves
huge waves of hammers begin to
rise and fall.

చివరికి

సున్నితత్వాన్ని కోల్పోయిన ప్రేమనే నేను
కామంగా గుర్తిస్తాను. సుకుమారమైన
ఆ పాలరాతి పాదాలని ప్రేమించి కూడా
నన్ను నేను కించపరుచుకున్నాను
కేవలం కామించానేమో అని
యీ పగుళ్ళ కాళ్ళు
వుప్పు కాగితంలాటి అరిచేతులు
విరామాన్నెరుగని కంఠస్వరాలు
వీటిని ప్రేమించాలని కలలు కంటాను
కానీ ఖచ్చితంగా వాటిని అవసరాలకి మాత్రమే
వుపయోగించు కుంటున్నాను
మనిషిలో చైతన్యం
దివ్యత్వం మీది మోజు లన్నీ
జీవితంలో ఒక దశకు మాత్రమే పరిమితమై
వుంటాయి... నశించిపోతాయి
పాపం తరువాత నిర్జీవులకుండేంతటి
బలమైన వాంఛలు
సజీవులకి కూడా వుండవు
శత్రువు యింట్లో ప్రియమైన
వస్తువుల్ని భుజిస్తున్నప్పుడో
స్వప్నస్థలన బాధతో నిద్ర లేచినప్పుడో
పశ్చాత్తాపం అతన్ని వూపులు వూపులుగా
వేధిస్తుంది

IN THE END

I recognize lust,

as the love which lost all feeling and finesse

despite havinge fallen in love with those marble feet

I belittled myself by doubting

whether I was consumed by lust

I dream of falling in love with tired and torn legs

with hands like sand paper

with voices that know no rest all their life

I know I am using them only for my needs

consciouness and fascination for divinity

are only confined upto a stage in man's life

They perish later - on

Alas, the ravishing desires

that devour these lifeless beings

are not to be seen even in living beings

while having had to eat food

offered by enemy or waking up with the inexplicable pain

of orgasm in sleep,

regret knocks out his being

Prose Poems of Vanamaali

అతని మెదడు కర్మాగారంలా రొదపెడుతూ
ఆలోచించను మొదలు పెడుతుంది
చివరికి
అతనికి హఠాత్తుగా అనుమానం వేస్తుంది
ఇవన్నీ నేను బయటికి వాగేస్తున్నానా
లేక మనసులోనే అనుకుంటున్నానా అని.

like repeated earthquakes
his brains begin to think
roaring like a factory
In the end
he is razed to ground with shame
I wonder whether
I am writing out my inside openly
or only thinking with in me.

ఆరవ నంబరు గది

ఏలాటి బరువూ బాధ్యతా లేని
హోటల్ జీవితం అంటే నేను పడి చస్తాను
ఆలాగని నా తల్లిని తండ్రిని ద్వేషిస్తానని కాదు
దూరం నుంచి చూస్తే వాళ్ళ హృదయాలు నన్ను
సింహద్వారాల్లా ఆహ్వానిస్తూ కనబడతాయి
దగ్గరికెళ్ళికొద్దీ దంతాలతో నిండిన వాళ్ల నోళ్లలో
కోరలు కనిపిస్తాయి
అందుకే వాళ్ళని లైంగిక వాంఛల కోసం పాకులాడిన
వేశ్యలూ వ్యభిచారులూ అన్నాను
కానీ యీ హోటల్‌లో అవేవీ గుర్తుకు రావు
కప్పలు కూడా అప్సరసల్లా కనిపిస్తాయి
పనిచేసే కుర్రాళ్లు గంధర్వుల్లా గోచరిస్తారు
నాదేహాన్ని దోమలు నక్షత్రాల్లా ముసురుకుంటాయి
యిక్కడ కల్లో నాకు వెస్టిండీస్ నుంచి
లేఖ వచ్చింది. కలం కాగితం కవరు లేఖ నిండా
అందమైన స్త్రీ చేతి అక్షరాలు...
కళ్ళాలని బిగించి పట్టుకున్నాను
ప్రాణాలెక్కడ ఎగిరిపోతాయో అని
కానీ దురదృష్టం నన్ను వెంటాడని చోటంటూ లేదు
నా మెదడును కుండలా పగలకొట్టేందుకు
తలుపు మీద శబ్దం చేశారు
పచ్చి బూతులు తిట్టుకుంటూ తలుపు తెరిచా
నా (రా) బంధువు ముఖాన్ని చూచేందుకు
ఓహ్ ఈ దేశస్తులకి మనిషినెలా

ROOM NO. 6.

How I wish to live in a hotel where the weight of life is set aside and all cares and worries are wiped out

That does not mean that I hate my parents

from a distance their hearts look like wide open gates

But when I go near them, I see fangs protruding from their teethful mouths.

That is why I say they committed the crime of adultery just for sex

But in this hotel I am not conscious of any of these things

Here toads also look like angels and room - boys like some celestial creatures

Masquitoes hem around me like heavenly stars

In dreams a letter comes from West Indies - Pen paper evelope and the letter all full of the magic of scribblings by the hand of a beautiful woman—

Then I hold my reins tightly lest my life might ebb out of my body

But there is no place where my misfortune does not chase me to

There was a knock on my door as if to break my brains like a fragile earthen pot

hurling out oaths at the visitor I opened the door only to find the face of my relative, a vulture like creature

నిద్రలేపాలో కూడా తెలీదు
హాయ్
నేను వెస్టిండీస్ కి చెక్కేస్తున్నా.

4-6-'76

Oh how exasperating it is

nobody knows in this country how to wake up a sleeping person

I am sure I shall sail off to West Indies

జారిపోయిన రంగులు

(మాధవికి అంకితం)

నా కపాలంలోకి దూరి ధ్యానం
చేసుకుంటూ కూర్చున్నాను
అందరూ కాదంటే
ఒక పాటను తాగితాగి అలసిపోయాను
సాయంత్రం నన్ను మోసపుచ్చి
అస్తమించిన సూర్యుడి లోకి కారిపోయింది...
మేలుకోవాలని లేదు నిద్రించాలని లేదు
మాట్లాడాలనిలేదు ఊరుకోవాలని
జారిపొతున్న రంగుల సముద్రం అలజడిలో
చెట్లు నిలబడ్డ పెద్ద కెరటాలు...
రాత్రి వస్తున్న అడుగుల చప్పుడు
కుక్క జీవితం మీద పడుకున్న నాకళ్ళు
దిగులు పడ్డ పశువుల్లా ఊన్యాన్ని
నిరికిస్తున్నాయి
చీకటి ఆకాశపు పొరల్లో మసక నక్షత్రాలు
నా ఆళల్లా మెరుస్తున్నాయి
ని వాగ్దానం మీద నమ్మకమే కాని లేకుంటే
ఈ సాయంత్రాన్ని హత్య చేసుండే వాణ్ణి

COLOURS THAT WITHDREW

I passed into my skull

and prayed covered in loneliness...

When all denied

I was tired drinking the song

for days on end-

Cheating me, the evening

slipped in to the setting sun

and flowed out

I don't like to wake up I don't like to sleep

I don't like to talk nor I like to be silent

In the great roaring sea of colours that withdrew

the trees stand up like rising waves...

the fanfare of coming night

Lying crouched in crumkled up

bed of my wretched life

my eyes stare expecting into

the nothingness like pathetic birds

In the layers of dark sky

stars twinkle like my feeble hokes

Had I had no faith in your promise

I would have murdered this evening.

Prose Poems of Vanamaali

ఈ కవితల్ని గురించి స్నేహితులు.....

మీ కవితా కన్య నిరాడంబరంగా ప్రకృతి సిద్ధమైన
రామణీయకంతో తన Originality ని ప్రదర్శిస్తోంది—

—దిలావర్

ఎంత గొప్పగా ఫీలై రాశాడు....
వనమాలిదే మరో కవితా చరణం గుర్తుకొస్తోంది.
"అర్థమైన ప్రతిదాన్ని సన్యసించే దురభ్యాసం నాకు"—
రాగాల పొయిట్రిని తలపింపజేసే వాక్యశకలం!
తత్వమూ కవిత్వము ఒకటి అపురూపమైన పరిపక్వ రచనలో—

—బి. నారాయణస్వామి

How softly you expressed the world that you have studied.
How surprised and happy I am....
You have the vision to see the naked spirit of
The journey of History—

—MALLELA

కవితా తత్వాన్ని కవితా రీతుల్ని అర్థం చేసుకుని
ఒక కొత్త గొంతుకను సృష్టించుకున్న కవులు మీరు.
కవితాశిల్పాలు మలచడంలో మీ ప్రజ్ఞ పరిణితమయింది—

—రావు వెంకటరావు

Check List

Book Number	PSO1J673	Date	24/11/2022
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CF, 48, 49		
Missing Pages	NO		
Prepared By	Yameema	Cutting By	Yameema
Scanned By	Mounika	Pages	53